నేటి దినపత్రిక
సూర్య
బుధవారం
20 మార్చి
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు, కృష్ణా

# గంపగుత్తుగా.. అమ్మకం?

## అనుచరులతో ఇష్టారాజ్యంగా కార్పొరేషన్‌ను ఏలేస్తున్న అధికారులు



- అడ్డూ అదుపులేని ప్లానింగ్
- దళారులతో నిండిపోయిన టౌన్ ప్లానింగ్ సెక్షన్
- గుంటూరులో వెలుగులోకి అక్రమాలు, స్థలాలు కబ్జా
- యధేచ్ఛగా అనుమతి లేని ఫ్లోర్లు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు కార్పొరేషన్ లోని ప్లానింగ్ విభాగం అక్రమలతో నిండిపోయింది. ఈ విభాగంలో తిష్ట వేసిన దళారులు దండిగా దండుకొని జేబులో నింపుకుంటున్నారు. ఖాళీ స్థలం కనబడితే కమ్మేసి కబ్జా చేస్తున్నారు. ఈ తంతు కార్పొరేషన్ ఉన్నతాధికారులకు తెలిసినా మిన్న కుండిపోతున్నారనే 2



ఎన్నికల ప్రవర్తనా నియమావళిని

# ఉల్లంఘిస్తే చర్యలు

### సమన్వయ శాఖల అధికారులతో కమాండ్ కంట్రోల్ రూం
### ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం
### ఇంకా ఎవరైనా ఉంటే వెంటనే ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చు : జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 19, మేజర్ న్యూస్ :** ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) ఈ నెల 16న సాధారణ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలుచేయడం జరుగుతోందని.. నిబంధనల ను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోను న్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీ రావు స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు తదితరాలపై కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ నిబంధనలు, మార్గదర్శ కాలకు అనుగుణంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు చర్యలు తీసుకోవడం జరిగిం దన్నారు. రాజ కీయ పార్టీలు, పోటీచేయనున్న అభ్య ర్థులు తదితరులు నిబంధనలపై అవగాహన పెంపొం దించుకోవాలన్నారు. మిగతా 2లో



రూ.50వేలు దాటితే

# ఆధారాలు చూపాల్సిందే..

- ఎన్నికల కోడ్‌లో పక్కా నిబంధన
- పెద్ద మొత్తంలో బంగారు నగలు ఉన్నా సీజ్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** మీ వద్ద రూ.50 వేల కన్నా ఎక్కువ నగదు ఉంటే ఎన్నికల అధికారులు లేదా పోలీసులు సీజ్ చేసే అవకాశం ఉంది. వెండి, బంగారు ఆభరణాలు మిగతా 2లో...

# జర్నలిస్ట్‌లు ఆందోళన చెందొద్దు



- ఇంచార్జ్ మంత్రి తీర్మానం కాపీ చెత్త కుప్పలో దర్శనం
- దరఖాస్తుల వివరాలు ఆన్‌లైన్‌లోనే ఉన్నాయి
- జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సోషల్ మీడియాలో వచ్చిన కథనం పై స్పందించిన కలెక్టర్ రాజాబాబు 2లో...

# పశ్చిమ వైసీపీదే..



### కొత్త చరిత్ర సృష్టించేందుకు ప్రజలు సిద్ధం
### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని 2లో..

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** వచ్చే ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సత్తా చాటుతుందని, విజయం సాధించి కొత్త చరిత్ర సృష్టిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు.

(మొదటిపేజీ తరువాయి)

## గంప గుత్తుగా గుంటూరు అమ్మకం?

విమర్శలు వస్తున్నాయి. అనుమతులు లేని ప్లాట్ లను గుంటూరులో గంపగుత్తగా అధికారులు అమ్మేస్తున్నారు.

అక్కడ ఒక్కో అధికారిది ఒక్కో వాటం, కట్టడం ఎలాంటిదైనా చేతికి 'కట్ట' అందాల్సిందే. ఒక్కో ఫ్లోర్‌కు ఒక్కో రేటు, ఖాళీస్థలాల కబ్జాకు మరోరేటు. వేలు దాటి లక్షల్లో వసూలు చేస్తున్నారు. ఇలా రేటుకట్టి గుంటూరు నగరాన్ని గంపగుత్తగా అమ్మేస్తున్నారు. ఒక్కో ఏరియాకు ఒక్కో అధికారి తన అనుచరులతో ఇష్టారాజ్యంగా నగర పాలక సంస్థలను ఏలేస్తున్నారు. దీనిలో రాజకీయ నాయకుల వాటాలూ తక్కువేం కాదు. దీనిపై నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి పరిశీలనలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఒక్కో ప్రాంతంలో ఒక్కోరేటు కట్టి భవనాలకు డబ్బులు వసూలు చేస్తున్నారు. దీని కోసం ఒక దళారీ వ్యవస్థనే టౌన్ ప్లానింగ్ అధికారులు ఏర్పాటు చేసుకున్నారు. కమర్షియల్ జోన్లో ఒకరేటు, రెసిడెన్షియల్ జోన్లో ఒకరేటు ఇలా అడ్డూ అదుపులేని దోపిడీ సాగిస్తున్నారు. నగర పాలక సంస్థకు చట్టపరంగా రావాల్సిన అదాయానికి పెద్దఎత్తున గండికొడుతున్నారు. లక్షల్లో అదాయాన్ని కోల్పోతోంది. ఎవరైనా ప్రశ్నిస్తే రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పి నోరుమూయిస్తున్నారు. గతంలో ఇలాగే అనుమతి లేకుండా నిర్మాణం కట్టుకునేందుకు లక్షలు పుచ్చుకుని వదిలేయడంతో కూలీల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. దీనికితోడు కొంతమందికి అనుకూలంగా వ్యవహరిస్తూ కార్పొరేషన్ స్థలాలు కబ్జా చేసినా చేయి తడపంగానే పక్కకు వెళ్లిపోవడం అలవాటుగా చేసుకున్నారు. టౌన్‌ప్లానింగ్ సెక్షన్లో అధికారులు, కొంతమంది సిబ్బంది దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతోంది.

దీనిపై "నేటి దినపత్రిక సూర్య పత్రిక ప్రతినిధి" జరిపిన పరిశీలనలో వచ్చిన విషయాలపై నేటి నుంచి వరుస కథనాలు...

# జర్నలిస్ట్‌లు ఆందోళన చెందొద్దు

**ఇంచార్జ్ మంత్రి తీర్మానం కాపీ చెత్త కుప్పలో దర్శనం**

**దరఖాస్తుల వివరాలు ఆన్‌లైన్‌లోనే ఉన్నాయి**

**జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సోషల్ మీడియా లో వచ్చిన కధనం పై స్పందించిన కలెక్టర్ రాజాబాబు**



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నంలో జర్నలిస్టులకు నివేశన స్థలాలను మంజూరు చేస్తూ సాక్షాత్తు జిల్లా ఇంచార్జ్ మంత్రి రోజా సంతకం చేసిన తీర్మానం కాపీ చెత్త కుప్పలో దర్శనం ఇవ్వడంతో జర్నలిస్టులంతా విస్తుపోయారు. మచిలీపట్నంలో 40 మంది జర్నలిస్టులు నివేశన స్థలాలకు అర్హులని ఇటీవల జిల్లా కమిటీ తీర్మానం చేసింది. ఎంతో గోప్యంగా ఉండాల్సిన కమిటీ తీర్మాన ప్రతులు సోమవారం రాత్రి ఐ&పిఆర్ డిడి కార్యాలయం పక్కన చెత్త కుప్పలో దర్శనమివ్వడంతో జర్నలిస్టులంతా నిర్ఘాంతపోయారు. ఈ కధనం పై వెంటనే స్పందించి ఈ విషయం పై జాయింట్ కలెక్టర్ ను విచారణ చేయమని కలెక్టర్ ఆదేశించారు. విచారణ లో బాధ్యులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇళ్లస్థలాలకు సంబంధించిన దరఖాస్తులు ఆన్‌లైన్ బ్యాకప్‌లో ఉంటాయి. కాబట్టి జర్నలిస్ట్‌లు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు.

## రూ.50వేలు దాటితే
# ఆధారాలు చూపాల్సిందే..

పెద్దమొత్తంలో ఉన్నా.. స్వాధీనం చేసుకుంటారు. ఎందుకంటే లోక్‌సభ , శాసనసభ,ఎన్నికల నేపథ్యంలో శనివారం నుంచి రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి(కోడ్) అమల్లోకి వచ్చింది. అత్యవసరాలకు ఎవరైనా నగదు తరలిస్తుంటే దానికి సంబంధించిన రసీదులు (బ్యాంకు నుంచి తీసుకున్నవి, చెల్లింపులకు సంబంధించిన పత్రాలు) వెంట పెట్టుకోవాలి. దుకాణాలలో సరకులకు చెల్లించే మొత్తం అయితే ముందస్తు అనుమతి పత్రం(కొటేషన్) ఉండాలి. నగలకు సంబంధించి ఆర్డర్ కాపీ, తరలింపు పత్రం తప్పనిసరి. బ్యాంకులు, నగదు రవాణా సంస్థలకు సంబంధించిన వాహనాలకు సూర్యాస్తమయంలోపే కార్యకలాపాలు నిర్వహించేందుకు అనుమతి ఇస్తారు. ఆసుపత్రుల్లో చెల్లించాల్సిన బిల్లులకు సంబంధించి రోగి ఓపీ పత్రాలు, రసీదులు వెంట ఉంచుకోవాలి. పోలీసులు, ఎన్నికల అధికారులు స్వాధీనం చేసుకున్న సొత్తును జిల్లాస్థాయిలో ఉండే కమిటీకి అప్పగిస్తారు. జిల్లా పరిషత్ సీఈవో నేతృత్వంలో ఉన్నతాధికారులు ఈ కమిటీలో ఉంటారు. వారికి తగిన ఆధారాలు చూపి సరైనవని తేలితే నగదు, వస్తువులను వెనక్కి ఇస్తారని ఎన్నికల అధికారులు చెబుతున్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు



(మొదటిపేజీ తరువాయి)

ఎంసీసీ అమలుకు సంబంధించి 30 మంది ప్రత్యేక అధికారుల బృందాలు పనిచేస్తున్నాయన్నారు. 42 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని.. అదేవిధంగా పబ్లిక్ స్థలాలు, ప్రైవేటు స్థలాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి అనాథరైజ్డ్ బ్యానర్లు, పోస్టర్లు, వాల్ రైటింగ్ తదితరాలను తొలగించడం, వైట్ వాష్ చేయడం, ముసుగులు వేయడం వంటి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఎంసీసీ అమలు విషయంలో ఆర్‌వోలు, ఏఆర్‌వోలుకు స్పష్టమైన మార్గనిర్దేశనం చేయడం జరిగిందన్నారు. ఎంసీసీ ఉల్లంఘనలకు సంబంధించి ఐపీసీ సెక్షన్ 188, 171హెచ్, 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం తదితరాల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ డిల్లీరావు స్పష్టం చేశారు.

**స్వచ్ఛంగా ఓటర్ల జాబితా**

సమష్టి భాగస్వామ్యంతో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పన జరిగిందని.. ఈసీఐ మార్గదర్శకాల ప్రకారం ఈ నెల 16వ తేదీవరకు వచ్చిన తొలగింపు, కరెక్షన్స్‌కు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 26వ తేదీలోపు పరిష్కరించేందుకు అవకాశముందన్నారు. అదే విధంగా ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల కానున్నందున అప్పటి వరకు చేర్పులు, బదిలీలకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు తెలిపారు. అర్హులెవరైనా ఉంటే వెంటనే ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది మార్చి 16 నాటికి జిల్లాలో 16,83,000 మంది ఓటర్లు ఉన్నారని.. వీరిలో 37,760 మంది యువ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. 85 ప్లస్ ఓటర్లు 8,519 మంది, 14,838 మంది పీడబ్ల్యూడీ ఓటర్లు ఉన్నట్లు వివరించారు. ఈపీ రేషియో 710, జెండర్ రేషియో 1,049గా ఉందన్నారు. రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్ తదితర విభాగాలతో 0866-2570051తో కలెక్టరేట్‌లో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూం పనిచేస్తోందని.. అదే విధంగా 9154970454 వాట్సప్ నంబరు కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కంట్రోల్ రూం, 1950 కాల్ సెంటర్, ఎన్‌జీఎస్‌పీ, సీవిజిల్ తదితరాలకు వచ్చిన ఫిర్యాదులను నాణ్యంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, కేబుల్ నెట్‌వర్క్ తదితరాల్లో ప్రకటనలకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) నుంచి అనుమతి అవసరమని వివరించారు. ప్రింట్ మీడియాలో ప్రకటనలకు ముందస్తు అనుమతి అవసరం లేదని.. అయితే ఎన్నికల వ్యయ వివరాల నమోదుకు ఎంసీఎంసీకి వివరాలు అందజేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించడంలో మీడియా పాత్ర కీలకమని పేర్కొంటూ పెయిడ్ న్యూస్‌పై గట్టి పర్యవేక్షణ ఉంటుందని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

**రూ. 10 కోట్లకు పైగా విలువైన సీజర్లు : సీపీ కాంతిరాణా టాటా**

జిల్లాలో నిష్పక్షపాత, శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందు కు పోలీసు శాఖ అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని సీపీ కాంతి రాణా టాటా అన్నారు. పోలీసు శాఖ ద్వార 2023, డిసెంబర్ 26 నుంచి 2024, మార్చి 18 వరకు 35,992 లీటర్ల మద్యం, 165.76 కిలోల గంజా యి, 33.97 కిలోల విలువైన లోహాలు, రూ. 4.19 కోట్ల నగదు తదితరాలను సీజ్ చేయడం జరిగిందని.. 2023, మార్చి 16 ఉంచి ఈ ఏడాది మార్చి 18 వరకు సెబ్ ద్వారా 37,841 లీటర్ల మద్యం, 5.5 కిలోల గంజాయిని సీజ్ చేయడం జరిగిందని.. సీజ్ చేసిన నగదు, మద్యం, విలువైన లోహాలు తదితరాల విలువ రాష్ట్రంలోనే అత్యధికంగా రూ. 10 కోట్లకు పైనే ఉందని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 443 ఆర్మ్స్‌కు గాను 361 డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 3,215 బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వివిధ శాఖల సమన్వయంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. 12 అంతర్రాష్ట్ర బోర్డర్ చెక్‌పోస్టులు పనిచేస్తున్నాయని.. అదేవిధంగా గూడవల్లి, ఇబ్రంహీంపట్నం, వారధి తదితర చోట్ల కూడా చెక్‌పోస్టులు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లను సందర్శించడం జరిగిందని..ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నాలుగు సీఆర్‌పీఎఫ్ బృందాలు ఇప్పటికే వచ్చాయని.. మరో బృందం రానుందని.. ఒక్కో బృందంలో 70-80 మంది ఉంటారని వివరించారు. రాత్రి సమయాల్లోనూ తనిఖీలను ముమ్మరం చేసినట్లు సీపీ కాంతిరాణా టాటా తెలిపారు.

- అనుమానిత బ్యాంకు లావాదేవీల పర్యవేక్షణ, చర్యలకు బ్యాంకులకు ఆదేశాలు.
- తీసుకెళ్లే నగదు పరిమితి నిబంధనలు, చర్యలు, ఆధారాలపై వివరణ. రూ. 10 లక్షలకు మించితే ఐటీ శాఖకు సమాచారం. అంతకులోపు నగదుపై నిబంధనల మేరకు స్థానికంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
- రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సభలు, సమావేశాలు తదితరాలకు అనుమతుల జారీ విధానం. సువిధ యాప్‌పై వివరణ.
- సోషల్ మీడియా వేదికల్లో అభ్యంతరకర, రెచ్చగొట్టే, గొడవలకు కారణమయ్యేలా పోస్టులు పెడితే చట్టప్రకారం చర్యలు.

# పశ్చిమ వైసీపీదే..

(మొదటిపేజీ తరువాయి)



34వ డివిజన్ అశోక్‌నగర్ లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ గుంటూరు పశ్చిమలో ఈ సారి ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీ తో గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తాను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేయడానికి ఇక్కడికి వస్తే.. ఇక్కడి ప్రజలు తనపై ఎంతగానో ఆదరాభిమానాలు చూపిస్తున్నారని ఆనందం వ్యక్తంచేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమను తాను ఎప్పటికీ మరిచిపోలేనని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. పేదల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మాత్రమే అని చెప్పారు. ఈ విషయం అందరికీ తెలుసనని అన్నారు. ఈ ఐదేళ్లూ అద్భుతమైన పాలనతో జగనన్న సరికొత్త చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు.

**బాబు కుట్రలు కొత్తేం కాదు**

ఎన్నికలు వస్తే.. చంద్రబాబునాయుడు పన్నే కుట్రలు, చేసే విష ప్రచారాలు, ఇచ్చే దొంగ హామీలు.. ఇలా అన్నీ ప్రజలకు తెలుసనని మంత్రి చెప్పారు. చంద్రబాబునాయుడిని ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ నమ్మరని తేల్చి చెప్పారు. ఎన్నికల సమయంలో దొంగ హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక ప్రజలను ఎలా మోసం చేయాలో చంద్రబాబుకు తెలిసినంతగా ఎవరికీ తెలియదని పేర్కొన్నారు. ఆయన కుట్రలు, కుతంత్రాలు ఈ రోజు ఏదో కొత్తగా చేస్తున్నవి కాదని మండిపడ్డారు. ప్రజలకు మంచి జరిగేందుకు, అందరికీ సంక్షేమ ఫలాలు అందేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ విజయం సాధించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజలకు మంచి జరగడాన్ని ఒక బాధ్యతగా తీసుకుని పార్టీ శ్రేణులు విజయం కోసం పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తొలుత స్వర్ణభారత్‌నగర్ కార్పొరేటర్ స్మితా పద్మజ ఇంటిలో కొద్దిసేపు ముచ్చటించారు. స్థానికులతో ఆప్యాయంగా మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గోపి శ్రీనివాస్, అందుగుల సంతోష్, ఆయా డివిజన్ల అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన కోర్టు భవనాల ప్రారంభోత్సవం





**నందిగామ, మార్చి 19, మేజర్ న్యూస్:** పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్ లో మంగళవారం నూతన సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, అడిషనల్ జూనియర్ జడ్జి కోర్టు భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ ఎన్టీఆర్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ శేష సాయి, హైకోర్టు జడ్జిలు కృపాసాగర్, గోపాలకృష్ణ మండేల తదితర జడ్జీల బృందం ప్రారంభించారు. న్యాయ వ్యవస్థ వల్ల జాతీయ వ్యవస్థ నడుస్తుందని, దేశానికి న్యాయ వ్యవస్థ ముఖ్య భూమిక అని, చట్టాలకు ఎవరో అతిథులు కాదని, న్యాయాన్ని కాపాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి మీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జున రావు, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ షేక్ ఆజాద్, ఉపాధ్యక్షులు బొబ్బిలిపాటి భాస్కరరావు,ప్రధాన కార్యదర్శి పి ప్రకాష్, ఎన్టీఆర్ జిల్లా సీనియర్ న్యాయవాదులు, నందిగామ పరిసర ప్రాంత న్యాయవాదులు, న్యాయ వ్యవస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 23న అరుణాచలంకు ప్రత్యేక సర్వీసు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈ నెల 23 వ తేది శనివారం అరుణాచలం గిరి ప్రదక్షణకు ప్రత్యేక సర్వీసును నడుపుతున్నట్లు ఎపిఎస్ఆర్టిసి డిపో మేనేజర్ కె.హనుమంతురావు విలేకరులకు తెలిపారు. మంగళవారం హనుమంతురావు తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి నెల పౌర్ణమికి అరుణాచలం గిరి ప్రదక్షణ కోసం ప్రత్యేక సర్వీసును నడుపుతున్నట్లు ఈ నెల 23 వ తేది శనివారం పాల్గున పౌర్ణమికి అవనిగడ్డలో సాయంత్రం 5 గంటలకు బస్సు బయలుదేరి రేపల్లె, బాపట్ల, కాణీపాకం, అర్ధవీడు, సిరిపురం, అరుణాచలం వెళ్ళి 24 వ తేది దైవదర్శనం అరుణాచల గిరి ప్రదక్షణ చేసుకుని అనంతరం కంచి, విష్ణుకంచి, కామాక్షమ్మ గుడి, బంగారు బల్లి, తిరుతుని, శ్రీకాళహస్తి దర్శించుకుని 26 వ తేది తిరిగి అవనిగడ్డ కు చేరుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక బస్సుకు రిజర్వేషన్ సౌకర్యం ఉందని, ముందు సీట్లు కావాల్సిన వారు త్వరపడి రిజర్వేషన్ చేయించుకోవాలని ఈ బస్సు టికెట్లు, ఆన్‌లైన్‌లోకానీ, ఎటిబి ఎజెంట్ల వద్ద కానీ రిజర్వేషన్ కౌంటర్ వద్ద కానీ పొందాలన్నారు. ఒకొక్కరికి రానూపోనూ బస్సు ఛార్జీ 3వేల రూపాయలని మరిన్ని వివరాలకు 9959225466 గానీ, 7382899427 గానీ సంప్రదించాలన్నారు.

## చిలకలూరిపేట- నడింపాలెం జాతీయ రహదారిపై చెక్ పోస్ట్



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మంగళవారం గుంటూరు దక్షిణ మండల సబ్ డివిజన్ చిలకలూరిపేట – గుంటూరు జాతీయ రహదారిపై నడింపాలెం సమీపంలో అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. సౌత్ సబ్ డివిజన్ డిఎస్పి మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ నిసార్ బాషా, ప్రత్తిపాడు ఎస్ ఐ సోమేశ్వర రావు తో పాటు సిబ్బంది వాహనాలను తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ లో ఎన్నికల పూర్తి అయ్యేవరకు 24 గంటలు వాహనాలు తనిఖీ చేస్తావని డీఎస్పీ తెలిపారు.

## బాధితులకు మైత్రీ ఫౌండేషన్ చెక్ అందజేత



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** స్థానిక బలరాముని పేట ఏరియాలో నివసిస్తున్న ఒక మహిళ తీవ్రమైన జబి సింద్రోమ్(ఎముకలు-నరాలు) వ్యాధితో బాధపడుతున్నారు. ఇద్దరు పిల్లలు సంతానం,భర్త చెడు వ్యసనాలకు అలవాటు పడి కుటుంబాన్ని పట్టించుకోకుండా ఉండటం వలన చేతిలో ఉన్న డబ్బంతా అనారోగ్యం కారణంగా ఖర్చుయిపోయింది. కనీసం పిల్లల స్కూల్ ఫీజులు కూడా కట్టలేని పరిస్థితిలో ఉండి మైత్రీ ఫౌండేషన్ ని సంప్రదించగా మంగళవారం మైత్రీ ఫౌండేషన్ సభ్యులు రూ.10,000ల చెక్ ను ఆ మహిళ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు వేణుకుమార్, జాయింట్ సెక్రటరీ రమాదేవి, సభ్యులు రామకృష్ణ మాస్టారు, రమాదేవి, అయ్యప్ప, రిలాక్స్ ప్రసాద్, అనిల్, తోకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాక్షాత్తు దేశ ప్రధాని వస్తే, కనీస భద్రత కల్పించారా ?

### ప్రజాగళం సభ భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలి

### టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్:** సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న ప్రజాగళం సభకు కనీస భద్రత కల్పించడంలోజగన్ ప్రభుత్వం విఫలమయ్యారని తెదేప నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ధ్వజమెత్తారు. మంగళవారం మండల గొల్లపూడి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, కూటమి సభను ఎలాగైనా చిన్నాభిన్నం చేయాలని, వైకాపా ప్రభుత్వం, పోలీసులు శాయశక్తులా ప్రయత్నించారని ఆరోపించారు. లక్షలాది మంది జనం వచ్చిన సభ విషయంలో వ్యవహరించే తీరు ఇలాగేనా అంటూ ప్రశ్నించారు. బీజేపీ, టీడీపీ, జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతో నభవిష్యత్ అన్నట్టు విజయవంతమైందని, మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులంతా పాల్గొన్ని,సభను విజయవంతం చేశారని తెలిపారు. అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాదిమంది సభకు రాలేకపోయారన్నారని,ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి, దోపిడీలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని, సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారన్నారు. ఏపీ ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరి సభ ద్వారా తెలుస్తోందని, ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని పిలుపునిచ్చారన్నారు. ఆరోగ్య శ్రీ సహా అనేక పథకాలకు కేంద్రం నిధులిస్తున్నా, ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ అంతా తామే ఇస్తున్నట్టు,ప్రచారం చేసుకుంటోందని ప్రధాని చెప్పింది. నూటికి నూరుపాళ్లు నిజమన్నారు. లక్షలాదిమంది ప్రజలు హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రత ఇదేనా? కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయిందని, స్వయంగా ప్రధాని హాజరైన సభ వైపు జనం తోసుకొస్తుంటే, నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా? పోల్స్ ఎక్కినవారు దిగాలని, వారిని స్థానిక పోలీసులు నియంత్రించాలని, స్వయంగా ప్రధానే చెప్పారంటే పోలీసు వైఖరి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.

ప్రధానమంత్రి సభలో క్రౌడ్ మేనేజ్ మెంట్ బాధ్యత ఎవరిది? అధికారులను ఏర్పాటుచేసి, జనాన్ని నియంత్రాంచాల్సిన బాధ్యత సీనియర్ పోలీసు అధికారులకు లేదా? అని ప్రశ్నించారు. ప్రధాని భద్రత, జనం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పోలీస్ బాస్‌లు ఎందుకు పట్టించుకోలేదో తెదేపా నేతల ఫిర్యాదును చీఫ్ ఎలక్షన్ కమిషన్ సమగ్ర విచారణ చేయాలన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు నర్రా వాసు, రంగినేని నరేంద్ర బాబు, సుంకర విష్ణు కుమార్, వేముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సోనీ ఇండియా నుంచి సినీఆల్టా బురానో డిజిటల్ సినిమా కెమెరా



**విజయవాడ మేజర్ న్యూస్:** కంపెనీ యొక్క అగ్రశ్రేణి డిజిటల్ సినిమా కెమెరాలు, సినీ ఆల్టా శ్రేణిలో భాగంగా సోనీ కొత్త బురానో కెమెరాను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త బురానో వెనిస్ 2 యొక్క కలర్ సైన్స్‌కు సరిపోయే సెన్సార్‌ను ఇది కలిగి ఉంది. ప్రత్యేకంగా సింగిల్ కెమెరా ఆపరేటర్‌లు, చిన్న సిబ్బంది కోసం రూపొందించబడింది. ఈ కెమెరా అసాధారణమైన చిత్ర నాణ్యతను అధిక మొబిలిటీతో మిళితం చేస్తుంది. పీఎల్-మౌంట్‌తో ఇన్-బాడీ ఇమేజ్ స్టెబిలైజేషన్‌ను కలిగి ఉన్న ప్రపంచంలోనే మొట్టమొదటి డిజిటల్ సినిమా కెమెరా గా నిలుస్తుంది. అదనంగా, కాంపాక్ట్ హౌసింగ్‌లో మొదటిసారిగా ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ మెకానిజంతో పాటు ఎలక్ట్రానిక్ వేరియబుల్ ఎన్డీ ఫిల్టర్ నిర్మాణం కంటే సన్నగా ఉంటుంది. ఈ కెమెరాను ఈ-మౌంట్ లెన్స్‌లతో ఉపయోగించవచ్చు.

## వేసవి క్యాంపెయిన్‌ను ప్రకటించిన క్రోమా




**విజయవాడ మేజర్ న్యూస్:** క్రోమా తమ వేసవి ప్రచారాన్ని మే 2024 వరకు ప్రకటించింది. ఎదురులేని డీల్స్, చెల్లింపు సౌలభ్యంతో తాజా గాడ్జెట్‌లతో సమ్మర్ సేల్ సరైన అవకాశాన్ని అందిస్తుంది. వినియోగదారులు 1.5 టన్ స్ప్లిట్ ఏసీలను కేవలం రూ. 1,500 నుండి స్టోర్‌లు, క్రోమా డాట్ కామ్ లో పొందవచ్చు. ఆకర్షణీయ మైన ఎక్స్‌ఛేంజ్, అప్‌గ్రేడ్ ఎంపికలు, క్యాష్ బ్యాక్ ఆఫర్‌లు, 24 నెలల వరకు ఫ్లెక్సిబుల్ ఈఎంఐ ప్లాన్‌లతో రూ. 45000 వరకు ప్రయోజనాలు పొందవచ్చు.

## ఫిట్జీ ద్రోణాచార్య-2 స్కాలర్‌షిప్ పరీక్ష ప్రారంభం

**విజయవాడ మేజర్ న్యూస్:** భారతదేశంలో పోటీ పరీక్షల స్వరూపాన్ని మార్చే దిశగా గణనీయమైన పురోగతితో, దేశంలోని ప్రముఖ కోచింగ్ ఇన్స్టిట్యూట్ అయిన ఫిట్జీ, ద్రోణాచార్య-2 స్కాలర్‌షిప్ పరీక్షను నిర్వహించనున్నామని ప్రకటించింది. ఈ పరీక్ష ఏప్రిల్ 7న నిర్వహించబడుతుంది. ఆరు నుంచి 12 తరగతులకు వెళ్లే విద్యార్థులు పాల్గొనడానికి అర్హులు. 6, 7, 8 తరగతులకు వెళ్లే విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 750 కాగా, ఆపై తరగతులకు రూ. 1500గా నిర్ణయించారు. విద్యార్థులు రిజిస్ట్రేషన్ ఫీజుపై 99 శాతం వరకు ఫీజు మినహాయింపు రూపంలో ప్రోత్సాహకాలను కూడా పొందవచ్చు. పరీక్ష కోసం నమోదు చేసుకోవడానికి ఏప్రిల్ 5 చివరి తేదీ అని ఫిట్జీ ప్రకటించింది.

## టీడీపీ నుండి వైసీపీలో చేరిన 50 మత్స్యకార కుటుంబాలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం మండలం కరగ్రహారం క్యాంబెల్ పేటలో 50 మత్స్యకార కుటుంబాలు పెద్దఎత్తున టీడీపీ నుండి వైసీపీలో చేరారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పేదలకు ఇస్తున్న సంక్షేమం, గుర్తింపు, సమస్యల పట్ల స్పందించే తీరు తమ మార్పుకు కారణమని పార్టీ మారిన వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో ఏనాడూ తమకు గుర్తింపు లేదని కులం పేరు చెప్పి ఓట్ల కోసం వాడుకోవడం తప్పితే తమకు సమస్యని కొల్లు రవీంద్రకు తెలిపితే సమస్యలు పట్టించుకునే వాడు కాదని తెలిపారు. తెలుగుదేశం పార్టీ దొంగ హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకోడం తప్ప ఒక్క హామీ అమలు చెయ్యదని, వైసీపీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తమకు సంక్షేమ పథకాలతో పాటు సొంత ఇంటి కల కూడా నిజమైందని అందుకే వైసీపీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి, వైసీపీ ఇంఛార్జి శొంఠి ఫరీద్, లంకె వెంకటేశ్వరరావు, బొర్రా విఠల్, వైసీపీ నాయకులు గ్రామ పెద్దల సమక్షంలో వైసీపీలో చేరుతున్నామని తెలిపారు. వైసీపీతోనే మాకు న్యాయం జరుగుతుందని బలంగా నమ్మి ఈరోజు పేర్ని కృష్ణమూర్తి కి అండగా నిలబడతామని తెలిపారు.

## బ్యాంకుల లావాదేవీల వివరాలను అందజేయాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం బ్యాంకుల్లో జరిపే లావాదేవీల వివరాలను అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు, ఎల్డీఎం జయవర్ధన్ తో కలిసి బ్యాంకర్లతో ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూలు ప్రకటించినందున జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉందన్నారు. వచ్చే ఏప్రిల్ 18వ తేదీ నుండి వివిధ రాజకీయ పార్టీల తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తారన్నారు. పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల కోసం ప్రత్యేకంగా ఒక బ్యాం కు ఖాతాను తెరిచి బ్యాంకు చెక్కు పుస్తకాన్ని జారీ చేసేందుకు వారికి అన్ని విధాలా సహకరించాలన్నారు. పోటీ చేసే అభ్యర్థి పేరిట గాని, అభ్యర్థి, ప్రధా న ఎన్నికల ఏజెంట్ తో కలిపి సంయుక్త ఖాతాను తెరవ వచ్చున్నారు. గత రెండు నెలలుగా ఒక లక్ష రూపాయలకు మించి ఏదైనా బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ అవుతుంటే వాటి వివరాలను అందజేయాలన్నారు. ముఖ్యంగా అనుమానాస్పద బ్యాంకు ఖాతాలపై నిఘా ఉంచి వాటి వివరాలను పంపాల న్నారు. ఒక బ్యాంకు ఖాతా నుండి ఎక్కువ మందికి సొమ్ము జమ అవుతుంటే ఆ వివరాలను తెలియజేయాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు బ్యాంకు లావాదేవీలు పూర్తయ్యాక దినసరి నివేదిక అందజేయాలన్నారు. ఏటీఎం నగదు తీసుకొని వెళ్లే ఔట్సోర్సింగ్ ఏజెన్సీల వాహనాల సిబ్బంది తప్పనిసరిగా క్యూఆర్ కోడ్ కలిగిన బ్యాంకుల లేఖలు, గుర్తింపు కార్డులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అందులో బ్యాంకుకు సంబంధించిన నగదు మాత్రమే ఉండాలని మూడో వ్యక్తి లేదా ఇతర వ్యక్తులకు సంబంధించిన నగదు ఉండరాదన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి భాస్కరరావు, పలు బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## కోర్టు ప్రారంభోత్సవ పారిశుధ్య పనులు పరిశీలన



**నందిగామ, మేజర్ న్యూస్:** పట్టణంలోని నూతనముగా సీని యర్ సివిల్ జడ్జ్ కోర్టు, అడిషనల్ జూనియర్ జడ్జి కోర్టు భవనం ప్రారం భోత్సవ కార్యక్రమంలో భాగంగా న్యాయ మూర్తులకు వసతి కల్పించే ఆర్ అండ్ బి అతిథి గృహ ప్రాంగణాన్ని, న్యాయమూర్తుల సముదాయల వద్ద జరుగుచున్న పారిశుధ్య పనులను మునిసిపల్ కమిషనర్ కే.హేమ మాలిని పరిశీలించారు. అక్కడ ఉన్నటువంటి చెత్త చెదారం, ఇతర సామాగ్రిని తీయించారు. అంతేకాకుండా ఆర్ అండ్ బి అతిథి గృహనికి వెళ్ళు మార్గము మరమ్మత్తులు చేయించారు. పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని వీధులు అపరిశుభ్రముగా వుంటే సహించేది లేదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ గురునాధం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కూలీలతో అపరాల సాగు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : దివిసీమలో రైతులు యాంత్రీకరణ ద్వారా ఎక్కువ శాతం వ్యవసాయం చేస్తుండగా కొంత మంది రైతులు మాత్రం కూలీలనే ఆశ్రయించి వ్యవసాయ పనులు చేస్తున్నారు. కూలీల కొరత అధిగమించేందుకు యాంత్రీకరణలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితాల పేరుతో ప్రజలను సోమరిపోతుల్లా తయారు చేస్తూ ఉండటంతో కూలీ పనులకు వెళ్ళే ప్రజలు పనులు మానేసి ప్రభుత్వం అందిస్తున్న ఉచితాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ తరుణంలో రైతులు వ్యవసాయ పనులు చేయాలంటే యాంత్రీకరణపైన ఆధారపడి వ్యవసాయ పనులు నెట్టుకొస్తున్నారు. కొద్ది మంది మాత్రం కూలీ పనులు సైతం వెళుతుండటంతో ఆ కొద్ది మంది కూలీలతోనే రైతాంగం వ్యవసాయ పనులను కొనసాగిస్తున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం ఉచితాలను ఇదే విధంగా కొనసాగిస్తే కూలీల కొరత రైతులను వేదించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

# జవ్వాజి కృష్ణ, రాణి పుణ్య దంపతుల సేవలు అద్భుతం



**గన్నవరం, మార్చి 19, మేజర్ న్యూస్ :** ఈ సమాజానికి జవ్వాజి సాఫ్ట్ టెక్ (జర్మనీ) చైర్మన్ జవ్వాజి వెంకట్ కృష్ణ, రాణి దంపతులు చేస్తున్న సేవలు అత్యద్భుతమైని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ అన్నారు. గన్నవరం లో మంగళవారం జవ్వాజి సాఫ్ట్ టెక్ చైర్మన్ కృష్ణ రాణి జవ్వాజి పుణ్య దంపతులకు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ జివ్వాజి సాఫ్ట్ టెక్ చైర్మన్ ఈ సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించడం జరుగుతుందని ముఖ్యంగా స్పందన మానసిక వికాస కేంద్రానికి రవణా నిమిత్తం వాహనం ఇవ్వడం జరిగిందని ఎన్నో దేవాలయాలకు విరాళాలు ఇచ్చి ఎంతో దాతృత్వాన్ని చాటుకున్నారని వెంకట్ తెలిపారు. లోక కళ్యాణం కొరకు శ్రీ వెంకటేశ్వర కళ్యాణం ఎంతో వైభవంగా జరిపి ఎంతోమంది మన్ననలు పొందారని ఆయన అన్నారు. జవ్వాజి సాఫ్ట్ టెక్ ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాలని వెంకట్ ఆకాంక్షించారు. కృష్ణ జవ్వాజి జర్మనీ లో స్థిరపడినప్పటికి పుట్టిన గడ్డను మరవకుండా ఎన్నో సేవాకార్యక్రమాలు చెయ్యడం ఎంతో ప్రసంశనీయమని ఆయన అన్నారు. జవ్వాజి స్పందన మానసిక వికాస కేంద్రానికి నిరంతరం అండగా ఉంటున్నారని ఈ సందర్భంగా వెంకట్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జివ్వాజి సాఫ్ట్ టెక్ చైర్మన్ కృష్ణ జివ్వాజి మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు పేదలకు, దివ్యాంగులకు, విద్యార్థులకు వితంతువులకు అత్యున్నతమైన సేవలు అందిస్తున్నారని ముఖ్యమైన దివ్యాంగుల కొరకు స్పందన మానసిక వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఉచితంగా విద్యా, వైద్య, రవాణా, బోజన సేవలు ఏర్పాటు చెయ్యడం ఎంతో అభినందనీయమని, స్పందన నకు అండగా ఉంటామని కృష్ణా జివ్వాజి తెలిపారు.కరోనా క్లిష్టమైన పరిస్థితులలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో గన్నవరం ప్రాంతంలో అద్భుతమైన సేవలు అందించారని మరిన్ని సేవాకార్యక్రమాలు విస్తరించాలని ఎల్లప్పుడూ స్పందన మానసిక వికాస కేంద్రానికి అండగా ఉంటామని కృష్ణా జివ్వాజి తెలిపారు.

## జర్నలిస్టుల హౌస్ సైట్స్ ఫైల్‌ని చెత్తకుప్పలో వేసిందెవ్వరు

### ఘటనపై సమగ్ర విచారణ జరపాలి : కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** కలెక్టరేట్‌లో భద్రంగా ఉండాల్సిన జర్నలిస్టల హౌస్ సైట్స్ ఫైల్ చెత్త కుప్పలో దొరకడంపై స్పందించిన కొల్లు రవీంద్ర ఘటనపై సమగ్ర విచారణ జరపాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కలెక్టరేట్‌లో సమాచార శాఖ డీడీని కలిసి వివరణ కోరారు. పది రోజుల క్రితం ఆఫీస్‌లో ఫైల్ మిస్ అయిందని డీడీ రవీంద్రకు తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారని తెలిపారు. డీడీ పని తీరుపై కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యా తారాహిత్యంగా వ్యవహరిస్తే ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తుందని డీడీని హెచ్చరించారు.

## తిరు నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాజ్యలక్ష్మీ అమ్మవారికి తిరు నక్షత్రం సందర్భంగా అత్యంత వైభవంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాటు జరుగుతున్నాయి. లక్ష్మీనారాయణ స్వామి వారి దేవస్థాన ఆవరణలో గల గీతామందిరం ప్రతిష్ఠ జరిగి 25 సంవత్సరాలైన సందర్భంగా పాల్గున మాసం, పౌర్ణమి ఉత్తర పాల్గుని నక్షత్రం పౌర్ణమిని పురస్కరించుకుని 25 వ తేది సోమవారం ఉదయం రాజ్యలక్ష్మీ అమ్మవారికి పంచామృతాభిషేకాలు అనంతరం సప్తగుండములతో, సప్త జిహ్వల ద్వారా శ్రీలక్ష్మీ నరసింహా సుదర్శన మహా యాగం, మహా పూర్ణాహుతి, మహాదాశీర్వచనం తదితర కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు పెద్ద ఎత్తున యాగదర్శనంతో పాటు యాగ ప్రదక్షణ చేసి శ్రీలక్ష్మీ అమ్మవారి దివ్యకృపాకటాక్షాలు పొందాలని ఆలయ ధర్మకర్త యర్రంశెట్టి శ్రీహరిబాబు మంగళవారం తెలిపారు.

## చిన్నాపురంలో గడప గడపకు సంక్షేమం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం మండలం, చిన్నాపురంలో గడప గడపకు సంక్షేమం కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), ఎంపీ సింహాద్రి చంద్రశేఖర్ తనయుడు సింహాద్రి రాంచరణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ కన్వీనర్ సోంఠి ఫరీద్, తోట వాసు, జన్ను రాఘవ, జంపన సుబ్రహ్మణ్యం, సర్పంచులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్నికల సెక్టర్ అధికారులతో ఆర్డీవో సమీక్ష



**నందిగామ, మార్చి 19, మేజర్ న్యూస్:** రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ. రవీంద్ర రావు (83 నందిగామ అసెంబ్లీ నియోజకవర్గం) సెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశములో రిటర్నింగ్ అధికారి (83-నందిగామ అసెంబ్లీ నియోజకవర్గం) సెక్టార్ల అధికారి పరిధిలో గల పోలింగ్ బూత్‌లో క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్ గురించి వివరించారు. సెక్టర్ అధికారులు వారి పరిధిలో గల పోలింగ్ స్టేషన్స్‌లో ఎటువంటి ఇబ్బంది జరగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించి ఉన్నారు. అదేవిధంగా సెక్టర్ అధికారులు పోలింగ్ స్టేషన్స్‌లో కావాల్సిన అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలనితెలియపరిచారు.ఈ కార్యక్రమంలో నందిగామ తాసిల్దార్ వై సరస్వతి, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ ఇస్మాయిల్, నియోజకవర్గంలో గల 23 సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## ముఠా కార్మికులతో మాటామంతి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం స్థానిక కోనేరు సెంటర్లో ముఠా కార్మికులతో మాజీ మంత్రి తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 584 మంది విద్యార్థులకు 6గురు గైహాజరు

అవనిగడ్డ మేజర్ న్యూస్ : 10 వ తరగతి పరీక్షలు 2 వ రోజు ప్రశాంతంగా ముగిసాయి. అవనిగడ్డలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల శ్రీ చైతన్య స్కూల్, ఎన్.ఆర్.ఐ వికాస్ స్కూల్స్‌లో 10 వ తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 584 మంది విద్యార్థులకు గానూ 2 వ రోజు 6 గురు విద్యార్థులు పరీక్షలకు గైహాజరైనట్లు ఎం.ఇ.ఒ ఎన్ శివశంకరరావు తెలిపారు. ఎన్.ఆర్.ఐ వికాస్ స్కూల్‌లో 228 మంది విద్యార్థులకు గానూ 225 మంది హాజరై ముగ్గురు గైహాజరు కాగా, శ్రీ చైతన్య స్కూల్159 మంది విద్యార్థులకు గానూ 159 మంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 197 మంది విద్యార్థులకు గానూ 194 మంది విద్యార్థులు హాజరై ముగ్గురు గైహాజరైయ్యారు.

# మంగళగిరిలో నారా లోకేష్‌పై తాజా లావణ్య? పోటీ ఇస్తుందా !





దుగ్గిరాల, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో గత ఎన్నికల్లో ఓటమి పాలైన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు తాజాగా మురుగుడు లావణ్య ల మధ్య పోరుకు మంగళగిరి నియోజకవర్గంలో శ్రీకారం చుట్టారు. రెండు దశాబ్దాల పాటు రాజకీయంలో తలప 0డిన కుటుంబం నుండి వైసీపీ పార్టీ పై మురుగుడు లావణ్య తాజాగా పోటీ. పడుతూ ప్రచారం సాగిస్తుండగా, దీనికి భిన్నంగా మూడు అడుగులు ముందుగానే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు మాజీ ముఖ్యమంత్రి అమరావతి అభివృద్ధి సృష్టికర్త, దేశ సంపదను ,రాష్ట్ర అభివృద్ధిని పెంచగలిగే అనుభవం కలిగిన రాజకీయ 0లో పరిపక్వం చెందిన నారా చంద్రబాబు నాయుడు తనయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రివర్యులు, మంగళగిరిని హబ్ గా మార్చగలిగే అభినవయువ నాయకుడు నారా లోకేష్ ప్రచారంలో ముందున్నాడు. ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల హృదయాల లో నిలవడం వల్లనే నారా లోకేష్‌ను లక్ష ఓట్ల. మెజార్టీతో గెలిపించుకుంటామనే.మాట మంగళగిరిలో మారు మ్రో . గుతుంది. మంగళగిరిలో నారా లోకేష్ గెలుపే ధ్యేయంగా 2019లో ఓటమి చెందినప్పటి నుండి ప్రజల మధ్య లో ఉంటూ 29 రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు సేవలు అందించడంలో ముందున్నారు .దీనికి తోడు ఎన్నికల నగర మోగడంతో మంగళగిరి నియో జకవర్గంలో గత దశాబ్ద కాలం నుండి అప రిష్కృతంగా ఉన్న సమస్యలను తెలుసుకునేం దుకు రచ్చబండ కార్యక్రమానికి నారా లోకేష్ తొలి అడు గులు వేశారు .తొలి విడతగా మంగళగిరి, తాడేపల్లితో పాటు దుగ్గిరాల మండలంలోని గ్రామాల మధ్యకు వచ్చి రచ్చబండపై కూర్చుని ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారు .ఎవరు ఊహించని విధంగా రచ్చబండపై దృష్టి పెట్టి పెండింగ్ సమస్యల ను. తెలుసుకుంటూ, దేశం పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కరి స్తానని, ఈ సమస్యలకు తోడుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సూపర్ సిక్స్ పథకాల ద్వారా మరింతగా ప్రజలకు సేవ చేసే భాగ్యం ఉంటుందంటున్నారు నారాలో కేష్. రచ్చబండ కార్యక్రమాల ను నిర్వహిస్తున్నట్లు గా వైసిపి పార్టీ ఊహించనప్పటికీ ,నారా లోకేష్ రచ్చబండ ద్వారా ప్రజల నుండి సమస్యలను తెలుసుకుంటూ, మరోవైపు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించాలం టూ రచ్చబండ కార్యక్రమంకు అశేషంగా తరలి వచ్చిన ప్రజలను,మహిళలను అభ్యర్థిస్తున్నారు. గత ఎన్నికల్లో ఓటమి చెందిన ప్పటి నుండి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల. నే. గట్టి పట్టుదల దీక్షతో యువగళం. ద్వారా పాదయాత్ర చేసి రికార్డు సృష్టిస్తూ ప్రజల సమస్యలను ప్రాంతాల వారీగా తెలుసుకుంటూ పాదయాత్రను దిగ్విజయం గా పూర్తి చేశారు .పాదయాత్ర భరోసా తనే మంగళగిరిలో నారా లోకేష్ స్వచ్ఛందంగా లక్ష ఓ ట్ల పైబడి మెజార్టీతో గెలిపించుకుంటామంటూ కార్యకర్తలు, నాయ కులు అభిమానులు , స్త్రీ శక్తి మహిళలు ముందు కు వస్తున్నారు.కార్యకర్తలు అభిమానులు ,మహిళల అండదండలతో నియో జకవర్గంలో నారా లోకేష్ ముందుకు పోతుండగా, రెండు దశాబ్దాలు పాటు రాజకీయ రంగంలో ఉన్న నేతల కుటుంబం నుండి వైసీపీ పార్టీపై పోటీ చేస్తున్న ము రుగుడు లావణ్య పోటీ ఇవ్వనుందా? నన్న సంకేతాలు ప్రజల నోట వెంట వినస్తున్నాయి. రాజకీయాలకు మురుగుడు లావణ్య కొత్తగా ఉన్నప్పటికీ ఇటు మురుగుడు హనుమంతరావు ,కాండ్రు కమలతో పాటు శాసన సభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి లు. గెలిపించుకునేం దుకు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. నారా లోకేష్ కు దేశం పార్టీ. తో పాటు జనసైనికులు ,బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమా నులు మెండుగా ఉంటూ దండిగా ప్రచారాలకు ముందుగానే నడుంబిగించడంతో నారా లోకేష్ కు లావణ్య గండి కొడుతుందా నన్న ప్రశ్నలు తలెత్త తున్నాయి .వైసిపి పార్టీ నుండి గంజి చిరంజీవిని కాదని లావణ్యను తెరపై తేవడం కూడా నారా లోకేష్ గెలుపుకు కలిసి వస్తుంద. నే వాదన అభిమానుల మనసుల్లో మెండుగా నిలిచిపోయింది .2019 ఎన్నికల్లో ఆర్కే పై ఓటమి చెందినప్పటికీ. నారా లోకేష్ గెలుపే ధ్యేయంగా ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజల మధ్యనే ఉంటూ,ప్రజలకు అధికారంలో లేకపోయినా స్వతహాగా సంక్షేమ పథకాలు చేపట్టడం కలసి వచ్చింది.వైసిపి పార్టీ అభ్యర్థి కంటే దేశం పార్టీ జనసేన, బిజెపి పార్టీల కలయికగా పోటీ చేస్తున్న నారా లోకేష్ పైనే నియోజకవర్గ ప్రజలు మ్రొగ్గు చూపుతున్నారు . ఇప్పటివరకు నియోజకవర్గంలోని ఓటర్లు మూడు పార్టీల పొత్తుతో పోటీ చేస్తున్న నారా లోకేష్ పై పోటీ పడుతున్న లావణ్యకు పెద్ద సవాల్ గానే ఉంటుంది. అయితే అధికార పక్షం నుండి బుజ్జగిం పులు ,అలిగిన నేతలు, పార్టీలు మారిన కార్యక ర్తలు ,నాయకులును ఒకే త్రాటిపైకి తెచ్చేందుకు త్రికరణ శుద్ధిగా పనిచేస్తున్న శాసనసభ్యులు రామ కృష్ణారెడ్డి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాజీ శాసనసభ్యులు. కాండ్రు కమలలు ప్రస న్నం చేసుకుంటూ ,సమన్వయం చేసుకొని ప్రచా రంలోకి వెళ్లాల్సిన పరిస్థితి.లు మెండుగా కనిపిస్తున్నాయి .దీనికి ముందుగానే నారా లోకేష్ వడివడిగా అడుగులు వేస్తూ జెట్ స్పీడ్ తో వేగాన్ని పెంచుతూ రచ్చబండలో సమస్యలు, తటస్థ ప్రముఖులతో వరుస భేటీలు వైసిపి పార్టీ. నుండి తరలివస్తున్న కుటుంబాలకు పసుపు కండువాలు కప్పుతూ అపార్ట్మెంట్ వాసులతో బ్రేక్ ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్లడంతో నారా లోకేష్ కు గెలుపు పెద్ద కష్టం కాదని పార్టీ అభిమానులు, కార్యకర్తలు చెప్తున్నారు .ఏది ఏమైనా మంగళగిరిని నారా లోకేష్ దక్కించుకోవడంలో పెద్దగా కష్టపడవలసిన పరిస్థితులు లేవని ,పోరు మాత్రం హోరాహోరీగా. ఉండదనే అభిప్రా యాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

# బ్రాహ్మణ హితైషి జగన్ - ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : బ్రాహ్మణ హితైషి ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి కొనియాడారు. బ్రాహ్మణ జాతికి అన్ని రంగాల్లో అగ్రతాంబూలం ఇవ్వడమే అందుకు నిదర్శనమన్నారు. గత పాలకులెవరూ చేయని విధంగా ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో బలోపేతం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈనెల 31వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి ఆం ధ్రప్రదేశ్ బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం జరుగ నున్న నేపథ్యంలో దాని నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ పి కామేశ్వరరావు, ప్రభుత్వ సలహాదారులు జ్వాలాపురపు శ్రీకాంత్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరరామశర్మ తదితర బ్రాహ్మణ ప్రముఖులతో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి విస్తృతంగా చర్చించారు. చంద్రమౌళినగ ర్‌లోని తన నివాసంలో జరిగిన ఈ భేటీలో లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, వైయస్ జగన్ ముఖ్యమం త్రిగా పాలనాపగ్గాలు చేపట్టిన నాటి నుంచి బ్రాహ్మణుల సంక్షేమంపై ప్రత్యేకంగా దృష్టి సారించి నట్లు చెప్పారు. అందులో భాగంగా తెలుగుదేశం



హయాంలో పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చ ంగా మారిన బ్రాహ్మణ కార్పొరేషన్‌కు 300 కోట్లు కేటాయించి పూర్తి స్థాయిలో బలోపేతం చేసినట్లు తెలిపారు. కోవిడ్ కల్లోల సమయంలో అర్చకులం దరికీ తలా 5వేల రూపాయలు కేటా యించి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలకు ప్రత్యేకంగా 234 కోట్లు కేటాయించి ఆలయాలకు పూర్వ వైభవం తెచ్చేందుకు ఆయన కృషి చేసినట్లు చెప్పారు. ఈ క్రమంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆలయ, అర్చక వ్యవస్థల మేలు కోసం కృషి చేస్తే... దానికి కొనసాగింపుగా వైయస్ జగన్ వారికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి బ్రాహ్మణ జాతి అభివృద్ధికి విశేషంగా పాటు పడ్డారని తెలిపారు. అంతేకాక పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అర్చకులకు వంశపా రంపర్య హక్కు కల్పించడమే కాక అసలు పదవీ విరమణ అన్న ప్రసక్తే లేకుండా చేసి బ్రాహ్మణుల దశాబ్ధాల కలను సాకారం చేసిన ఏకైక నాయకుడుగా జగన్‌ను కొనియాడారు. బ్రాహ్మణ జాతి మేలు కోసం ఎంతో కృషి చేసిన వైయస్ జగన్ మరో 30 ఏళ్ళ పాటు ముఖ్యమంత్రిగా కొనసాగేలా బ్రాహ్మణులంతా మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. 31వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే రాష్ట్ర స్థాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు అండగా నిలవాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ పి కామేశ్వరరావును ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), ఆడిటర్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవం వేడుకలు



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : దుగ్గిరాల రైలుపేట మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవ వేడుకలను. ఘనంగా నిర్వహిస్తున్నారు .ఈనెల 16 నుంచి 20 వరకు దేవాలయ ప్రథమ వార్షికోత్సవం వేడుకలను ఘనంగా జరుగుతుండగా దీనిలో భాగంగా గత మూడు రోజులు పాటు దేవస్థానం ప్రాంగణంలో సుప్రభాత సేవ ,శ్రీవారి అర్చన యజ్ఞనము ,నీరాజనం మంత్రపుష్ప ,తీర్థ గోష్టి పారాయణం వంటి కార్యక్రమాలు ను కొనసాగిస్తున్నారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఉదయం శ్రీ సుదర్శన ఆరాధన కార్యక్రమం ప్రారంభించగా గ్రామానికి చెందిన చుండూరు ఉమామహేశ్వరరావు వెంకట అనంతలక్ష్మి, కంభంపాటి క్రాంతి కుమార్ వనజ, అప్పాపురం శేషగిరి దంపతులు యజ్ఞంలో పాల్గొన్నారు . సాయంత్రం సమయాన పారాయణం, శ్రీ లక్ష్మీ యజ్ఞం వంటి కార్యక్రమాలను చేపట్టారు .చివరి. రోజైనా బుధవారం స్వామివారికి పూలంగి సేవ, నిత్య హవనము పూర్ణాహుతితో ప్రారంభించి అన్న ప్రసాద వితరణ నిర్వహించి సాయంత్రం సమయాన గ్రామోత్సవం జరుగునున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో యజ్ఞ రుత్వికులు దీవి శ్రీమాన్ స్వావిఓ, ఆలయ అర్చకులు మోహన శర్మ ,కమిటీ సభ్యులు కొంగర సుధీర్ ,కోనేరు మల్లిబాబు గూడూరు వెంకటరావు, కంభంపాటినరేంద్ర కుమార్ ,చింతమనేని కొండయ్య ,కొంగర జోగేంద్ర ,భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల హితవు కోరిన రాజన్న జగనన్న - ప్రభుత్వ విప్ అప్పిరెడ్డి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : దేశ చరిత్రలోనే ముస్లిం మైనారిటీల మేలు కోరిన ముఖ్యమంత్రులు ఇద్దరే ఇద్దరని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్లతో ముస్లిం సమాజపు సంక్షేమానికి ఒకడుగు ముందుకు వేస్తే... నేడు ముఖ్యమంత్రి వైయస్ జగన్ వారిని అన్ని విధాలా బలోపేతం చేసే దిశలో నాలుగడుగులు ముందుకు వేసినట్లు ఆయన వెల్లడించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన ఎండీ బాబూఖాన్ మంగళవారం బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా లేళ్ళ అప్పిరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా బాబూఖాన్‌ను శాలువాతో సత్కరించి మరీ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ సముచిత స్థానం కల్పించినట్లు చెప్పారు. ముస్లింల పేదరికానికి నిరక్ష్యరాశ్యతే ప్రధాన అవరోధం అన్న నిజాన్ని ప్రజాసంకల్ప పాదయాత్ర ద్వారా ముందే గ్రహించిన ముఖ్యమంత్రి ప్రణాళికాబద్ధంగా వారిలో అక్షరాశ్యతా శాతం పెంపుకు కృషి చేసినట్లు చెప్పారు. అందులో భాగంగానే కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా, అది కూడా ఇంగ్లీషు మీడియంలో విద్యను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. ఇలా ముస్లింల మేలు కోసం ఎంతో చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు ముస్లిం సమాజం మొత్తం అండగా నిలవాలని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. బాబూఖాన్‌ను అభినందించిన వారిలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్ మార్కెట్ బాబు, మాజీ కార్పొరేటర్ ఉడతా కృష్ణ, బీసీ సెల్ రాష్ట్ర నేత ఓర్సు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఎస్ఎస్‌సి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకురాలు పార్వతి



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలోని ఎస్ ఎస్ సి పరీక్షా కేంద్రాలను ఎస్ ఎస్ సి పరీక్షల రాష్ట్ర పరిశీలకురాలు పి పార్వతి మంగళవారం సందర్శించారు. దుగ్గిరాలలోని బాలుర ,బాలికల ఉన్నత పాఠశాలలను జిల్లా పరిషత్ ఈమని జిల్లా పరిషత్ పాఠశాల, పెదపాలెం జిల్లా పరిషత్ పాఠశాల లోని సెంటర్లను మండలా విద్యాశాఖ అధికారి కే శ్రీనివాసరావు లు సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరు పట్ల విద్యార్థులకు కల్పించిన వసతులు పట్ల సంతృప్తి నీ వ్యక్తం చేశారు. ఈ నాలుగు సెంటర్లలో మొత్తం 495 మంది విద్యార్థులకు గాను 464 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

## పారని పథకం.. తీరని దాహం



రెంటచింతల మేజర్ న్యూస్ : ఎండలు మండిపోతున్నాయి.పల్లె జనం దాహంతో తల్లడిల్లుతున్నారు.మార్చి ప్రారంభంలోనే తాగునీటి కష్టాలు మొదలయ్యాయి.ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని ప్రభుత్వం గతంలో జల్ జీవన్ పథకం కింద ప్రతి గ్రామంలో ఇంటింటికి కుళాయిల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది.ప్రభుత్వం ఆశయం బాగున్నా ఆచరణలో చిత్తశుద్ధి లేకపోవడంతో తాగునీరు అందకపోగా మరోపక్క ఇందుకు సంబంధించిన పనులు సకాలంలో పూర్తి కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షణ సరిగా లేక గ్రామాల్లో కుళాయిల ఏర్పాటుకు ఆలస్యవుతోంది. ప్రస్తుతం వేసవిలో కూడా నీరు అందించని పరిస్థితి ఏర్పడింది.బిందెడు నీటి కోసం గ్రామాల్లో అవస్థలు పడుతున్నారు.తాగునీటి పథకాల నిర్వహణ లోపంతో నీరు పూర్తిస్థాయిలో అందించలేక పోతున్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.మండలంలోని పలు గ్రామాల్లో వేసవి ఆరంభంలోనే తాగు నీటి ఎద్దడి నెలకొంది.మంచినీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గోలి,జెట్టిపాలెం,మల్లవరం,కొత్త గంగ రాజు పల్లె తదితర గ్రామాల్లో గత నెల రోజులుగా తీవ్ర తాగునీటి సమస్య నెలకొంది.సమగ్ర మంచినీటి పథకం నుంచి సరఫరా చేసే నీరు పూర్తిగా రావడం లేదు.వాటికోసం ఏర్పాటుచేసిన ట్యాంకులు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి.తాగునీటి పథకాల బోరు బావుల్లో ఇటీవల భూగర్భ జలాలు లోతుకు పడిపోవడంతో అందులో నుంచి నీరు అరకొరగా రావడంతో గ్రామాల్లోకి పూర్తిస్థాయిలో నీరు చేరడం లేదు.వేసవి ఆరంభం కావడంతో ప్రజలు పదరాని పాట్లు పడుతున్నా పాలకులు,అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జనసేన నాయకులను కలిసిన నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు తూర్పు నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి నజీర్ మంగళవారం జనసేన పార్టీ ఆఫీస్ వచ్చి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావుని, పిఎసి మెంబర్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ని జిల్లా నాయకులను మర్యాదపూర్వకంగా వచ్చే ఎన్నికల్లో గెలుపే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలని జన సేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తన విజయానికి సహకరించాలని కోరారు.

# నిపేద విద్యార్థికి ల్యాప్‌టాప్ వితరణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సొంత లాభం కొంత మానుకుని పొరుగువారి అభ్యున్నతికి పాటుపడే వారే తన దృష్టిలో మానవత్వం గల మంచి మనుషులని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేసారు. అందుకే తానెప్పుడూ ప్రార్ధించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని అందరికీ చెబుతుంటానని ఆయన తెలిపారు. మానవత్వం పరిమళించే అలాంటి మంచి మనుషులు నేటి సమాజానికి ఎంతైనా అవసర మని.. అలాంటి వారిని సాదర ంగా స్వాగతించేందుకు, అభినందించేందుకు, తానెప్పుడూ సిద్ధంగా ఉంటానని.. ఆయన ప్రకటించారు. పాతగుంటూరులోని ఒక నిరుపేద కుటుంబానికి చెందిన వెలుతుర్ల కార్తీక్ రెడ్డి బీటెక్ ఫస్టియర్, జయశ్రీ బీటెక్ మూడవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో తల్లి తండ్రులు వేరుపడగా.. వారు చిన్నతనం నుండి తమ అమ్మమ్మ వెంకాయమ్మ, తాతయ్య వెంకటేశ్వరరెడ్డి వద్దే పెరుగుతున్నారు. ముఠా పనికి వెళ్ళే తాతయ్య కూడా ఇటీవల పక్షవా తానికి గురవడంతో ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. రోజువారీ జీవనం గడవడ మే కష్టంగా మారిన ఈ నేపథ్యంలో వారు మెరుగైన విద్యను అభ్యశించేందుకు ల్యాప్‌టాప్ అవసర మైంది. అయితే కుటుంబ ఆర్థిక స్థితి గతుల దృష్ట్యా ఇటు ల్యాప్‌టాప్ కొనుగోలు చేయలేక, అటు నాణ్యమైన విద్యను అభ్యశించలేక ఇబ్బంది పడుతున్న వారి కష్టం చూసి తల్లడిల్లిన అమ్మమ్మ వెంకాయమ్మ ఈ విషయాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య దృష్టికి తీసుకెళ్ళింది. దీనికి సానుకూలంగా స్పందించిన పానుగంటి చైతన్య చొరవ తీసుకుని ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన సతీష్, గుడిపాటి భాస్కర్ ఆర్థిక సాయంతో వారి అవసరాలకు తగిన ల్యాప్‌టాప్ కొనుగోలు చేసి దాన్ని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి చేతులమీదుగా మంగళవారం వారికి అందజేశారు. బృందావన్ గార్డెన్స్ లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, పరోపకారమే పరమార్ధంగా ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బండా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), మార్కెట్ బాబు, ఉడతా కృష్ణ, సత్యనారాయణ రెడ్డి, ఓర్సు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. - ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పేద విద్యార్థికి ల్యాప్‌టాప్ వితరణ సొంత లాభం కొంత మానుకుని పొరుగువారి అభ్యున్నతికి పాటుపడే వారే తన దృష్టిలో మానవత్వం గల మంచి మనుషులని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేసారు. అందుకే తానెప్పుడూ ప్రార్ధించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని అందరికీ చెబుతుంటానని ఆయన తెలిపారు. మానవత్వం పరిమళించే అలాంటి మంచి మనుషులు నేటి సమాజానికి ఎంతైనా అవసరమని.. అలాంటి వారిని సాదరంగా స్వాగతించేందుకు, అభినందించేందుకు, తానెప్పుడూ సిద్ధంగా ఉంటానని.. ఆయన ప్రకటించారు. పాతగుంటూరులోని ఒక నిరుపేద కుటుంబానికి చెందిన వెలుతుర్ల కార్తీక్ రెడ్డి బీటెక్ ఫస్టియర్, జయశ్రీ బీటెక్ మూడవ సంవత్సరం విద్యను అభ్యశిస్తున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో తల్లి తండ్రులు వేరుపడగా.. వారు చిన్నతనం నుండి తమ అమ్మమ్మ వెంకాయమ్మ, తాతయ్య వెంకటేశ్వరరెడ్డి వద్దే పెరుగుతున్నారు. ముఠా పనికి వెళ్ళే తాతయ్య కూడా ఇటీవల పక్షవాతానికి గురవడంతో ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. రోజువారీ జీవనం గడవడమే కష్టంగా మారిన ఈ నేపథ్యంలో వారు మెరుగైన విద్యను అభ్యశించేందుకు ల్యాప్‌టాప్ అవసరమైంది. అయితే కుటుంబ ఆర్థిక స్థితి గతుల దృష్ట్యా ఇటు ల్యాప్‌టాప్ కొనుగోలు చేయలేక, అటు నాణ్యమైన విద్యను అభ్యశించలేక ఇబ్బంది పడుతున్న వారి కష్టం చూసి తల్లడిల్లిన అమ్మమ్మ వెంకాయమ్మ ఈ విషయాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య దృష్టికి తీసుకెళ్ళింది. దీనికి సానుకూలంగా స్పందించిన పానుగంటి చైతన్య చొరవ తీసుకుని ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన సతీష్, గుడిపాటి భాస్కర్ ఆర్థిక సాయంతో వారి అవసరాలకు తగిన ల్యాప్‌టాప్ కొనుగోలు చేసి దాన్ని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి చేతులమీదుగా మంగళ వారం వారికి అందజేశారు. బృందావన గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, పరోపకారమే పరమార్ధం గా ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బండా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), మార్కెట్ బాబు, ఉడతా కృష్ణ, సత్యనారాయణ రెడ్డి, ఓర్సు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా రాజకీయ నేతల బ్యానర్లు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తాం



గుంటూరు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) అమలులో భాగంగా తొలగించిన రాజకీయ పార్టీల పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు సరైన అనుమతులు లేకుండా తిరిగి ఏర్పాటు చేస్తే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలీసు కేసులు నమోదు చేయాలని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) అధికారులకు నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్ఓ) కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ నగరంలోని నగరంపాలెం, కన్నా వారితోట, రైల్ పేట, నాజ్ సెం టర్, కొత్తపేట, వసంతరాయపు రం, శారదా కాలని, సంజీవయ్య నగర్, నెహ్రూ నగర్ ల్లోని పలు ప్రాంతాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కోడ్ మేరకు నగరంలోని ప్రభుత్వ ఆస్తులపై గల అన్ని రకాల వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలను, బహిరంగ ప్రదేశాలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రైల్వే, రోడ్డు వంతెనలు, ప్రభుత్వ బస్సులు, విద్యుత్ స్తంభాలు, మున్సిపల్ సమావేశ ప్రదేశాల్లోని అన్ని రకాల రాజకీయపరమైన అడ్వర్టైజ్మెంట్లు, వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు అన్నింటినీ తొలగించడం జరుగుతుందన్నారు. కొన్ని ప్రాంతాల్లో తొలగించిన వాటిని సరైన అనుమతి తీసుకోకుండా కొందరు తిరిగి ఏర్పాటు చేస్తున్నారని క్షేత్ర స్థాయి ఎంసిసి అధికారులు రిపోర్ట్ ఇస్తున్నారని, అటువంటి వారి పై వెంటనే పోలీసు కేసులు నమోదు చేయాలని ఏఆర్ఓలను ఆదేశించారు. నగరంలో ఎక్కడైనా ఎంసిసి ఉల్లంఘనలను ప్రజలు గుర్తిస్తే నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కంప్లైంట్ సెల్ కు కాల్ చేసి తెలియచేయడం లేదా వివరాలను 98499 08391 కు వాట్స్ అప్ ద్వారా పంపితే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యటనలో ఏఆర్ఓ సునీల్, భీమరాజు, ఎంసిసి టీం అధికారి అనుపమ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యలక్ష్మి అమ్మవారి కళ్యాణం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక అరండల్‌పేట అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ 29వ వార్షిక బ్రహ్మోత్సవముల భాగంగా మంగళవారం ధాన్య లక్ష్మి నారాయణుల కళ్యాణం వైభవంగా జరిగింది. అమ్మ వారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ, కుంకుమ పూజలు జరిగాయి. శ్రీచక్ర అభి షేకం, లలితా సహస్రనామ పారాయ ణం, వేదపండితుల ఆధ్వర్యంలో ధాన్య లక్ష్మీనారాయణుల ఉత్సవమూర్తులకు దంపతులచే కళ్యాణం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు మర్రిపాటి ప్రసాద్ పర్యవేక్షించారు.

# మద్యం కనిపెట్టినోడే సిగ్గుపడేలా ఏపీ బ్రాండ్లు




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'ఏపీలో జగన్ బ్రాండ్లకు మద్యం కనిపెట్టినోడే సిగ్గుపడుతున్నారు. జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలలో జగన్ కు కూడా వాటాలున్నాయి.' అని టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ విమర్శించారు. చేబ్రోలు మండలంలోని వేజెండ్లలో డాక్టర్ పెమ్మ సాని, మాజీ ఎమ్మెల్యే ధూళి పాళ్ల నరేంద్రతో కలిసి మంగళవారం పర్యటించా రు. అందులో భాగంగా ఆయన వేజెండ్ల లోని పలు ప్రాంతాలలో పర్యటిస్తూ స్థానికులను కలుసుకొని మాట్లాడారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్, ప్రజల 45 ఏళ్ల భవితవ్యాన్ని నాశనం చేశారన్నారు. ఇక మళ్ళీ రానేమో అన్న భయం తోనే స్థానిక ఎమ్మెల్యే అక్రమ మైనింగ్ తో చెలరేగి పోతున్నారని తెలిపారు. అదే దోపిడీలో జగన్ కు వాటాలు లేవంటే నమ్మగలమా? అని ఆయన నిలదీశారు. స్థానిక ఎమ్మెల్యే ఒక్క ఛాన్స్ ఇస్తేనే 700 ఎకరాలు మింగేశారని, ఇక పార్లమెంట్ కు వెళ్తే ఇంకేం చేస్తారోనన్నారు. తాను చట్ట సభలోకి అడుగు పెట్టిన మారు క్షణం నుంచి ప్రజలకు భరోసాగా ఉంటానని, ముస్లింల మనోభావాలకు, స్వేచ్ఛకు విఘాతం కలగకుండా చూసుకుంటానని స్పష్టం చేశారు. అలాగే ధూళిపాళ్ల మాట్లాడుతూ ముస్లింలకు నిజమైన న్యాయం చేసింది టీడీపీ అని తెలిపారు. రంజాన్ తోఫా, మసీదుల మరమ్మతు లు, విద్యార్థులకు సహాయ సహకారాలు అందిం చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ జగన్ ప్రభుత్వంలో ముస్లింల కోసం ఒక్క రూపాయి అయినా ఖర్చు చేసారా? అని ప్రశ్నించారు. ఈ పర్యటనలో మండల ప్రెసిడెంట్ మైలా వెంకటరామారాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చేది మూరెడు..!మెనూ బారెడు..!

**మెనూ చూస్తే బారెడు.. కేటాయింపులు చూస్తే జానెడు.. ఏం పెడతారు.. ఎలా పెడతారు.. కనీస ఆలోచన లేదు.. ఇక చిన్నారికి నెలకూ కూరగాయలు, పోపులకు కేవలం ఇచ్చేది రూ.45.. అదే గర్భిణీకి అయితే రూ. 112.50.. ఒక పక్క బయట మార్కెట్‌లో ధరలు మండిపోతున్నాయి... కేజీ కూరగా యలు కొనడమే గగనం.. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు.. వండి పెట్టలేమని చెబుతున్నారు.**



గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజన ప?థకం మళ్లీ ప్రారంభమైంది. పూర్వ ప్రా?థమిక పాఠశాలల విద్యార్థులతో పాటు గర్భిణులు, బాలింతలకు కూడా పోషక విలువలు కలిగిన ఆహారం అం దించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గతంలోనే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారం భించినప్పటికి కరోనా మహమ్మారి కారణంగా దాదాపు రెండేళ్లుగా లబ్ధిదారులకు డ్రై రేషన్ అందించారు. గతకొద్ది నెలలుగా చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం వండిపెడుతు న్నారు. అయితే గర్భిణులు, బాలింతలకు మధ్యా హ్న భోజనం అంగన్‌వాడీ కేంద్రాల్లోనే వండి వడ్డించాలని ప్రభుత్వం తాజాగా ఆదేశాలివ్వడంతో పాటు మెనూ కూడా నిర్ణయించింది. అనే అంగన్వాడి కేంద్రాల్లో వండి పెట్టే భోజనం తినేందుకు గర్భిణులు తల్లులు ముందుకు రావడం లేదని తెలిసింది, మెనూ ప్రకారం ఒక్కో కేంద్రంలో రోజుకు కనీసం 30 మందికైనా ఆయాలు మధ్యా హ్న భోజనం తయారు చేయాల్సి ఉంటుంది. దీనికి తోడు కోడిగుడ్లు ఉడికించడం కూడా ఆయాల బాధ్యతే. అయితే ఒక్క ఆయాతో ఈ పనులు నిత్యం ఏ విధంగా సాగుతాయన్న ప్రశ్న తలెత్తుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలను ఏర్పాటు చేశారు. అయితే అంగన్ వాడీ కేంద్రాల్లో ఒక్క ఆయా మాత్రమే చిన్నారులను వారి ఇంటి నుంచి తీసుకొచ్చి తిరిగి ఇంటికి పంపడం, భోజనం అనంతరం చిన్నారుల చేతులు శుభ్రపర్చడం వంటి పనులు నిర్వర్తించాల్సి ఉంటుంది. దీంతో పాటు మధ్యాహ్న భోజనం తయారు చేసిన వంట పాత్రలను తిరిగి శుభ్రపర్చడం వంటి అదనపు పనులు ఆయా లకు భారంగా కానున్నాయి. దీంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. మేం చేయాలని చెబుతున్నారు. ముందు పెట్టుబడి పెట్టాల్సిందే... మధ్యాహ్న భోజనానికి అవసరమైన బియ్యం, కందిపప్పు, నూనె,కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేస్తోం ది. అయితే కూరగాయలు,పోపులు, గ్యాస్‌ను అంగన్‌వాడీలు ముందుగా పెట్టుబడి పెట్టి కొనుగోలు చేయాల్సిందే. నెలంతా ఖర్చు చేసి మాసానంతరం బిల్లులు సమర్పిస్తే ప్రీ స్కూల్ పిల్లలు ఒక్కొక్కరికి రోజుకు కూరగాయలకు రూ.1.25 పైసలు, పోపులకు 25 పైసలు, గర్భిణులు, బాలింతలకు కూరగాయలకు రూ.3, పోపులకు 75 పైసలు వంతున ప్రభుత్వం చెల్లిస్తుంది. అంటే నెలకూ ఒక్కొక్క చిన్నారికి రూ.45, గర్భిణు లకు రూ.112.50 చెల్లిస్తార నమాట. కొత్తగా పథకం ప్రారం భించినా పాత మెనూనే అమలు చేస్తున్నారు. వారం మెనూ ఇలా.. ఒక్కొక్క రోజు ఒక్కొక్క పోషక విలువలు కలిగిన కూరగాయలు, ఆకు కూరలతో భోజనం ఉండేలా మెనూ రూపొందించారు. సోమవారం తల్లులకు అన్నం, దోసకాయ పప్పు, కోడిగుడ్డు కూర, 200 మి.లీ. పాలు అందిస్తారు. పిల్లలకు అన్నం దోసకాయ పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలు ఇస్తారు. మంగళవారం అన్నం, టమాటా పప్పు, కోడి గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు : పులిహోర, టొమాటో పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ బుధవారం అన్నం, ఆకుకూర పప్పు, కోడి గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ గురు వారం తల్లులకు ఎగ్‌ఫ్రైడ్ రైస్, ఆకుకూర కూరగాయలతో సాంబారు, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం ఆకుకూర, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ శు క్రవారం అన్నం, బీరకాయ లేదా మునగాకు లేదా పాలకూరతో గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం, సొరకాయ పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలు, శనివారం తల్లులకు వెజిటబుల్ రైస్, ఆకుకూర, కూరగాయలతో సాంబారు, 200 మి.లీ పాలు, పిల్లలకు వెజిటబుల్ రైస్, ఆకుకూర, ఉడికించిన కోడిగుడ్డు-1, 100 మి.లీ పాలను అందించను న్నారు. గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరిగా ప్రతిరోజు అందించాలి. రాష్ట్రంలో మాతా శిశు మరణాలు తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా చాలామంది గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి భోజనం చేయడానికి సుఖంగా లేరని అధికారులకు సమాచారం అందుతుంది. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాల నుంచి అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన గర్భిణీ స్త్రీలకు, బాలింతలు, చిన్నారులకు మెనూ పదార్థాలు నేరుగా వారికే అందజేశారు.

# పిఠాపురంలో కులాల ఐక్యత మొదలైంది : పవన్ కల్యాణ్

మంగళగిరి: మేజర్ న్యూస్ : పిఠాపురంలో కులాల ఐక్యత మొదలైందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఆ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు.. పవన్ సమక్షంలో జనసేనలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "నా గెలుపు కోసం మాత్రమే పిఠాపురం నుంచి పోటీ చేయట్లేదు. గాజువాక, భీమవరంతో పాటు పిఠాపురం కూడా నాకు ముఖ్యమే. ఇక్కడి నుంచే పోటీ చేయాలని ఎక్కువగా విజ్ఞప్తులు వచ్చాయి. నన్ను అసెంబ్లీకి పంపిస్తామనే హామీ చాలా మంది ఇచ్చారు. ఇకపై పిఠాపురాన్ని నా స్వస్థలం చేసుకుంటా. ఇక్కడి నుంచే రాష్ట్ర భవిష్యత్తు మార్చేందుకు ప్రయత్నిస్తా.

**లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తా..**

పిఠాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గం చేద్దాం. ఒక ఎమ్మెల్యే తలచుకుంటే ఎంత అభివృద్ధి చేయొచ్చో అంత చేసి చూపిస్తా. నియోజకవర్గంలో విద్యా, వైద్య, ఉపాధి అవకాశాలు పెంచుతాం. పిఠాపురంలో రైతును కన్నీరు పెట్టనివ్వను. కేంద్ర నాయకత్వం నన్ను ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేయమని అడిగింది. కానీ, ఎమ్మెల్యేగా పోటి చేయడమే నాకిష్టం. తొలుత రాష్ట్రం కోసం పనిచేసి తర్వాత దేశం కోసం చేద్దాం. 2009లో పిఠాపురం నుంచి ప్రజారాజ్యం తరఫున వంగా గీత గెలిచారు. ఆమె వైకాపాను వీడి జనసేనలోకి రావాలి. రూ.వందల కోట్లు ఖర్చు పెట్టి నన్ను ఓడించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.. పిఠాపురంలో లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తా. వ్యవస్థపై కోపంతో ఎవరూ నోటాకు ఓటు వేయొద్దు" అని విజ్ఞప్తి చేశారు.

# గుంటూరు తూర్పులో తెదేపా గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో గుంటూరు బృందావన్ గార్డెన్స్ లోని గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమసాని చంద్రశేఖర్ కార్యాలయంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలతో మంగళవారం ముఖ్య సమావేశం జరిగింది రాష్ట్ర భవిష్యత్తు కోసం రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త బాధ్యతగా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని రాష్ట్ర యువత భవిష్యత్తు మారాలన్నా, అన్ని వర్గాల ప్రజల సంతోషంగాఉండాలన్న , కార్మికులకు ఉపాధి దొరకాలి అన్న, రాజధాని అమరావతి పూర్తవ్వాలన్న,సంక్షేమం, అభివృద్ధి జరగాలన్న చంద్రబాబు నాయుడు నీ ముఖ్యమంత్రిగా రావాలని ముఖ్యంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఉమ్మడి టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వ ఏర్పడాలని దానికోసం టిడిపి కార్యకర్తలు నాయకులు అందరూ బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని నిత్యం ప్రజల్లోనే ఉంటూ వారిలో చైతన్యం తేవాలని పిలుపుని చ్చిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్. ఎంపీ అభ్యర్థి చంద్రశేఖర్. కోరారు . సమావేశంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# మీడియా మానిటరి విభాగం పరిశీలన



గుంటూరు, మేజర్ న్యూస్ : సాధరణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కలక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఎలక్షన్ కో ఆర్డినేషన్ సెక్షన్ , లీగల్ సెల్ , మీడియా సర్టిఫికేట్ అండ్ మానిటరింగ్ కమిటీ విభాగాన్ని , డీఆర్సి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కంట్రోల్ రూమ్ లను జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పరిశీలించి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి వారికి తగు సూచనలు అందజేసారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల అధికారికి ప్రతి రోజు సమర్పించాల్సిన నివేదికలను నిర్ణీత సమయంలోపు పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పెద్ది రోజా , కమిటీ ల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# కాకినాడ ఎంపీ అభ్యర్థిని ప్రకటించిన జనసేన



మంగళగిరి, మేజర్ న్యూస్ : మంగళగిరి: తెదేపా, భాజపాతో పొత్తులో భాగం గా జనసేనకు రెండు పార్లమెంట్, 21 అసెంబ్లీ నియోజకవర్గాలు కేటా యించి న విషయం తెలి సిందే. ఈ నేపథ్యంలో కాకినాడ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అభ్యర్థిని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటిం చారు. మంగళ గిరిలోని పార్టీ కేంద్రకార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గ నేతలతో పవన్ సమావేశమయ్యారు. కాకినాడ ఎంపీ అభ్యర్థిగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పోటీ చేస్తారని ప్రకటించారు. ఉదయ్ తన కోసం ఎంతో త్యాగం చేశారని, భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. నన్ను ఎంపీగా పోటీ చేయమని ప్రధాని మోదీ, అమిత్ షా చెబితే ఆలోచిస్తా. అప్పుడు పిఠాపురం నుంచి ఉదయ్, కాకినాడ ఎంపీగా నేను పోటీ చేస్తాం అని పవన్ తెలిపారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## గన్నవరం నియోజవర్గ టీడీపీ పోల్ మేనేజ్మెంట్ కో ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు



**గన్నవరం, మార్చి 19, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి సూచనల మేరకు త్వరలో జరగనున్న లోక్ సభ, శాసనసభ ఎన్నికల షెడ్యూలు ప్రకటన వచ్చినందున గన్నవరం నియోజకవర్గంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యర్థిత్వం ఆశిస్తున్న వారు పాటించవలసిన ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి మంగళవారం ఉదయం గన్నవరం తహసీల్దార్ వారి కార్యాలయంలో ఆవరణలో ఏర్పాటుచేసిన ఛాంబర్ లో 71 గన్నవరం శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి, జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గీతాంజలి శర్మ మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళి నీ పాటించాలని ఎన్నికల కోడ్ అమరలోకి వచ్చిన సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో రాజకీయ పార్టీల పక్షాన ఉన్న ఫ్లెక్సీలు, బోర్డులు తొలగించాలని సొంత స్థలాలలో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలంటే అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అనుమతులు లేని వారి మీద ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేస్తామని, సొంత స్థలాలలో కూడా అనుమతులు తీసుకుని రాజకీయ పార్టీల తరఫున ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాట్లు చేసుకోవాలని దీనికి ఆన్ లైన్ ద్వారా ఎన్నికల కమిషన్ సువిధ యాప్ ను ఏర్పాటు చేసిందని దీనిలో రాజకీయ పార్టీలు హోర్డింగులు, ఫ్లెక్సీలు, సమావేశాలు, తాత్కాలిక ఎన్నికల కార్యాలయాలు, మైక్ ప్రచారం కి సంబంధించిన నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తులు అందజేస్తే త్వరితగతిన సింగిల్ విండోలో అనుమతులు మంజూరు చేస్తామని తెలియజేశారు.

అట్లాగే నియోజకవర్గంలో ఈరోజుకు 2,76,985 మంది ఓటర్లు గా ఉన్నారని విజయవాడ రూరల్ లో 88,111, గన్నవరం మండలంలో 73,853 మంది బాపులపాడు మండలంలో 71,481 మంది ఉంగుటూరు మండలంలో 43,540 మంది ఓటర్లు ఉన్నారని సమావేశం దృష్టికి తీసుకుని వచ్చారు. ఓటర్ల దరఖాస్తులకు సంబంధించి జనవరి 6 నుంచి ఈ నెల 19 వరకు చేర్పులకు సంబంధించి ఫారం–6 ద్వారా 4,513 మంది నూతన ఓటర్లు ధరకాస్తు చేసుకోగా 3,082 మందిని ఆమోదించడం జరిగిందని,మృతుల ఓట్లు తొలగింపులకు సంబంధించి ఫారం–7 ద్వారా 5,895 దరఖాస్తులు రాగా 5,458 దరఖాస్తులు ఆమోదించడం జరిగిందని, పేరు మార్పులకు సంబంధించి ఫారం–8 ద్వారా 5,956 దరఖాస్తులు రాగా 5,167 దరఖాస్తులు ఆమోదించామని,ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యిన తరువాత తొలగింపుకు సంబంధించి ఫాం–7, పేరు మార్పునకు సంబందించి ఫాం–8 ధరకస్తులు స్వీకరించటానికి అవకాశం లేదని కేవలం 2024 జనవరి 1 కి 18 స0!!లు నిండిన కొత్త ఓటర్లు ఎవరైనా నమోదు చేసుకోవాలంటే సంబందించిన ధృవ పత్రాలతో స్థానిక బి.ఎల్.ఓ లదగ్గర గానీ ఆన్ లైన్లో దరకస్తు చేసుకోవాలని ఈ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.

గన్నవరం నియోజకవర్గంలో కిందట శాసనసభ ఎన్నికల్లో జరిగిన హింసాత్మక ఘటనలు రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టిలో ఉన్నాయి అని జరగబోయే శాసనసభ ఎన్నికల్లో ఎవరైనా ఈ హింసాత్మక ఘటనలకు పాల్పడినట్లయితే సహించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సమావేశంలో గన్నవరం నియోజకవర్గ టి.డి.పి పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ.. గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా అధికార పార్టీ తరఫున బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటుచేసిన "సిద్ధం" హోర్డింగులను వెంటనే తొలగించాలని నియోజకవర్గంలోని వివిధ పోలింగ్ స్టేషన్లలో భవనాలపై ఇంకా వైకాపా రంగులు అధికార పార్టీ స్లోగన్స్ ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని, నియోజకవర్గ వ్యాప్తంగా ఫారం 6 కు సంబంధించి 352 దరఖాస్తులు, ఫారం 7 కి సంబంధించి 286 దరకాస్తులు,ఫారం 8 కు సంబంధించి 314 దరఖాస్తులు, ఇంకా పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలి అని బాపులపాడు మండలం సింగన్నగూడెం గ్రామంలో ఎన్నికల కోడ్ ను యదేచ్చగా ఉల్లంఘించి సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించ దానికి కారణమైన పంచాయతీ కార్యదర్శి, దానిలో భాగస్వామ్యమైన స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకొని వెళ్లారు.

దీనిపై స్పందించిన గీతాంజలి శర్మ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం పోలింగ్ స్టేషన్ లపై ఉన్న వైకాపా రంగులను ఇప్పటికే తొలగించాము అని ఇంకనూ ఎక్కడైనా ఉన్నట్లయితే పోలింగ్ స్టేషన్ల వారీగా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి సమాచారం అందిస్తే వెంటనే తొలగింపు చర్యలు తీసుకుంటామని సింగన్నగూడెం ఘటనపై ఇప్పటికే విచారణకు ఆదేసెంచామని బాపులపాడు మండల పరిషత్ అధికారి దగ్గర నుంచి నివేదిక అందగానే అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సువిధ యాప్ గురించి పి.పి.టి ఇచ్చి రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పుస్తకాలను అందజేశారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తంగిరాల శ్రీనివాసరావు (టి.డి.పి), నాదెండ్ల మోహన్ (బి.జె.పి), నీలం ప్రవీణ్ కుమార్ (వై.సి.పి),కళ్ళం వెంకటేశ్వరరావు (సి.పి.ఎం), సుంకర వీరభద్ర ప్రసాద్ (కాంగ్రెస్), తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయ ప్రతినిధి కొండిశెట్టి జగన్మోహన్ రావు, గన్నవరం తహసిల్దార్ ఎన్.వి.ఎస్ పవన్ కుమార్, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ ఏ.ఎస్.ఆర్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందరూ మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధి చేస్తా!



**మంగళగిరి,మేజర్ న్యూస్:** రాబోయే ఎన్నికల్లో ఘనవిజయం సాధించాక అందరూ మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధి చేస్తానని నారా లోకేష్ అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తూ మంగళగిరిలో పేదరికం లేకుండా చేయడమే తన ధ్యేయమని అన్నారు. మంగళగిరిని రాష్ట్రంలోనే నెం.1గా తీర్చిదిద్దాలన్న యువనేత నారా లోకేష్ సంకల్పానికి నియోజకవర్గ వ్యాప్తంగా అనూహ్య స్పందన లభిస్తోంది. యువనేత మాటలకు ఆకర్షితులైన వివిధపార్టీల ప్రముఖులు టీడీపీలో చేరుతున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో సుమారు 130 కుటుంబాలు నారా లోకేష్ సమక్షంలో మంగళవారం ఉండవల్లిలోని నివాసంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారందరికీ యువనేత పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎర్రబాలెం గ్రామానికి చెందిన నల్లబోతుల సుబ్బారావు, చొప్పవరపు గోపి, బరిగల కోటేశ్వర రావు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, ఇదే గ్రామానికి చెందిన షేక్ జిలానీ, షేక్ అబ్దుల్ రజాక్, షేక్ జహంగీర్ బాషా ఆధ్వర్యంలో 30 మైనార్టీ కుటుంబాలు, కురగల్లు గ్రామానికి చెందిన తోట శివశంకరావు, తాడిబోయిన కామేశ్వరావు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు,నిడమర్రు గ్రామానికి చెందిన మేడ రామయ్య ఆధ్వర్యంలో 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ...ఎవరైనా ఎన్నికల్లో ఓడిపోతే మళ్లీ ఆ ప్రాంతంలో కనపడకుండా తిరుగుతుంటారు.2019లో నేను ఓడిపోయినప్పటి నుంచి మంగళగిరిలో నియోజకవర్గంలోనే ఉండి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. దాదాపు 29 కార్యక్రమాలు నియోజ కవర్గం లో అమలుచేస్తున్నాం. అధికారంలో లేకపోయినా నేను తీసుకువచ్చిన ఐటీ పరిశ్రమ ద్వారా 150 మందికి ఉద్యోగాలు వచ్చాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నాం.గత ఎన్నికల్లో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను, ఈసారి 53వేల మెజార్టీతో గెలిపించి నన్ను శాసనసభకు పంపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా.50 రోజులపాటు రోజుకు 2 గం టలు నా కోసం కేటాయించి గెలుపు ఆవశ్యకతపై ప్రచారం చేయాలని లోకేష్ కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, తోట పార్థసారథి, ఆకుల జయసత్య ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే.. ప్రతీ కుటుంబానికి నెలకు రూ. 5వేలు




**గుడివాడ, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఇందిరమ్మ అభయ హస్తం పథకం కింద ప్రతీ కుటుంబానికి నెలకు రూ. 5వేలు వారి బ్యాంకు ఖాతాల్లో వేస్తుందని నియోజ కవర్గ ఇన్చార్జి శిష్టా దత్తాత్రేయులు పేర్కొన్నారు. బేతవోలు ఇందిరానగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఇందిరమ్మ అభయహస్తం ఆన్ లైన్ పోర్టల్ లో తెల్లరేషన్ కార్డు మహిళల ఓటరు కార్డు ఐడీల నమోదు ప్రక్రియను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వద్దాది రాజేష్, తుమ్మల కాళీ, మహమ్మద్ ఆలీ, కసిరెడ్డి సత్యవతి, వద్దాది శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుజ్జుల మైఖేల్ గురు పట్టాభిషేకం



**గుడివాడ, మేజర్ న్యూస్:** అభాగ్యులకు అండగా ఉండేందుకు ప్రతీ క్రైస్తవుడూ ప్రయత్నించాలని 41వ గురు పట్టాభిషేకాన్ని జరుపుకున్న ఫాదర్ గుజ్జుల మైఖేల్ కోరారు. ఏలూరు రోడ్డులోని మౌంట్ కార్మెల్(ఆర్సీఎం) చర్చిలో ఫాదర్ మైఖేల్ 40 సంవత్సరాలు పూర్తిచేసుకుని, 41వ సంవత్సరంలోకి అడుగు పెట్టడంతో 41వార్షిక గురుపట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. సహాయ గురువు డి. జాన్ హరీష్, సిపియార్ సిస్టర్, ఆమె బృందం మైఖెల్ని ఘనంగా సత్కరించారు. తొలుత కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి ఆధ్వర్యంలో కౌన్సిల్ సభ్యులు, పలువురు భక్తులు ఫాదర్ మైఖేల్ ని సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన దివ్యపూజా బలిలో ఫాదర్ మాట్లాడుతూ 40యేళ్లు ప్రభువు సేవలో తనజీవితం పూర్తిచేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు బాలరాజు, జీవరత్నం, స్వామి దాసు, ఉపదేశకులు సెబాస్టియన్, క్రీస్తు రాజు, భాస్కర్, ఆంటోనీ, స్వామి దాసు, మరియదళ సభ్యులు, దీక్షా పరులు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ప్రజల్లో ధైర్యం నింపేందుకే పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**గుడివాడ, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆదేశాల మేరకు మేలో జరిగే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గుడివాడ డీఎస్పీ శ్రీకాంత్, పామర్రు సీఐ నేతృత్వంలో గుడివాడ సబ్ డివిజన్ పరిధిలోని పెద పారుపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెదపారుపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి.రాజు చినపారుపూడి, గురువిందగుంట, మహేశ్వరపురం, ధుల్లవానిగూడెం, దోసపాడు, వెంట్రాప్రగడ, యలమర్రు గ్రామాలలో ఏఆర్ అడిషినల్ ఎస్పీ ప్రసాదు ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆర్మీ పోలీస్ తో కలిసి, అధికారులు గ్రామాల్లో సంచరిస్తూ ఎటువంటి గొడవలు, ఉద్రేక పరిస్థితులు లేకుండా శాంతియుతంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందేలా, ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడానికి ప్రధాన కారణం ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ధైర్యాన్ని నింపేందుకేనని అధికారులు తెలిపారు. ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని, దానికి పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని పోలీసు అధికారులు భరోసా ఇచ్చారు.